ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72126
Reg. H. 309

ఉదయం *

Largest Circulated Telugu Daily Published From The Capital

బర్త్‌డే అండ్ వెడ్డింగ్ కేక్స్ స్పెషలిస్ట్స్
KARACHI BAKERY
మోజంజాహి మార్కెట్, సికింద్రాబాద్ బ్యాంక్ ఎదుటగా, హైదరాబాద్. ఫోన్: 43502
SNOS & NAHN

STATE INFORMATION CENTRE ANDHRA PRADESH HYDERABAD

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరాశాస్త్రి

మీనాక్షి పంపులు, మోటార్లు
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే ఆమోదింపబడినది
Sales Branch: Meenakshi Industries,
5-1-526/2, Hill Street Ranigunj,
Secunderabad. Phone No. 72996.

112272

సంపుటి 11 : సంచిక 99 * సికిందరాబాద్ 9—1—1971 శనివారం * 6 పేజీలు : 12 పైసలు

ఆర్థికరంగంలో ద్రవ్యోల్బణధోరణులు అరికట్టడానికి రిజర్వుబ్యాంక్ చర్యలు

బ్యాంక్ రేటు 6శాతానికి హెచ్చింపు: పరపతి సౌకర్యాలపై ఆంక్షలు

ధరల పరిస్థితిలో మార్పురాకుండా జాగ్రత పహించినట్టు అధికారుల ప్రకటన

బొంబాయి, జనవరి 8 (పి.టి.ఐ)

బ్యాంక్ రేటును ఐదునుండి ఆరుశాతానికి పెంచారు. ఈహెచ్చింపు రక్షణం అమలులోకి వచ్చినది.

డిపాజిట్లపై వడ్డీరేట్లను అరశాతం, బ్యాంకులు ఇచ్చే రుణాలపై వడ్డీరేటును పెంచి శాతం పెంచారు. కొన్ని ప్రత్యేక సన్నాలకు మాత్రం ఇది వర్తించదు

బ్యాంకులలో డిపాజిట్లను, హామీలను ప్రోత్సహించడం, రుణాలపై ఆంక్షలు విధించడంద్వారా ద్రవ్యోల్బణ వైఖరులను అరికట్టడానికి యీ చర్యలు గైకొన్నారు.

1968 మార్చినుండి బ్యాంక్ రేటు ఐదు శాతంగా నే కొనసాగుతున్నది. ఆర్థిక మాంద్యాన్ని ఎదుర్కొని, దేశ ఆర్థిక వ్యవస్థకు ప్రోత్సాహం ఇవ్వడానికిగాను అప్పటి ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ బ్యాంక్ రేటును ఆరు శాతం నుండి ఐదు శాతానికి తగ్గించి కేంద్ర ప్రభుత్వపు బడ్జెట్‌లో ప్రకటించారు.

రిజర్వు బ్యాంక్ గవర్నర్ శ్రీ ఎస్. జగన్నాథన్, డిప్యూటి గవర్నర్ డాక్టర్ ఆర్. కె. హజారీలు నేటి సాయంత్రం విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటి పరిస్థితి దేనికి దారితీస్తుందో అనే ఇబ్బంది ఇచ్చే అవకాశం ఇవ్వడంపై అంక్షలు అవసరమని అన్నారు.

1970 సంవత్సరంలో బ్యాంకులు ఇచ్చిన అదనపురుణాలు అదనపు డిపాజిట్లకన్నా మించిపోయాయని డాక్టర్ హజారీయే చెప్పారు.

రిజర్వు బ్యాంక్ నుండి వాణిజ్య బ్యాంకులు తీసుకొన్న రుణాల మొత్తం యీనెల మొదట్లో 351 కోట్లదాకా ఉన్నదని ఆయన చెప్పారు.

బ్యాంకు రేటు హెచ్చింపును గురించి నేటి పరిణామం నుండే బొంబాయిలో వదంతులు ప్రచారమైనవి.

వడ్డీ రేటు హెచ్చింపు ఫలితంగా ఆ మేరకు భారం వినియోగదారులపై పడే అవకాశం లేదా? అని ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు, రిజర్వు బ్యాంకు ప్రస్తుత ధరల పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని, అవసరమైన అనేక చర్యలను తీసుకున్నదని శ్రీ జగన్నాథన్ సమాధానమిచ్చారు.

ఆర్థిక రంగంలో దోరణులను అదుపులో పెట్టడానికి ఈ చర్యలు అవసరమైనవి అని ఆయన అన్నారు.

ధరల విషయమై ప్రభుత్వానికి, రిజర్వు బ్యాంకుకూ మధ్య సమన్వయం పూర్తిగా ఉన్నదనీ, ఈ చర్యలు జరిగాయని మరో ప్రశ్నకు శ్రీ జగన్నాథన్ సమాధానమిచ్చారు.

రిజర్వుబ్యాంకు ప్రకటన వచ్చిన ఒకే క్షణానే పరిశ్రమ స్టాక్ బ్రోకర్లు అనే ఇండెయ్యాలను ఇచ్చే అప్పులపైవడ్డీరేట్లను వీడున్నర శాతం నుండి ఎనిమిదిన్నర శాతానికి పెంచింది

మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరవాత బ్యాంకు రేటును ఏడు సార్లు మార్చారు. మొదట మూడుసార్లుమాత్రమే ఉండిన బ్యాంకురేటు ఇప్పుడు ఆరు శాతానికి పెరిగింది.

వాటాలు ధరలు తగ్గుముఖం

బ్యాంకురేటు హెచ్చింపు ప్రభావంవల్ల బొంబాయిలో నేడిరాత్రి షేర్‌మార్కెట్‌లు ధరలు తగ్గిపోతాయి.

వెండి, బంగారం ధరలు మట్టుకు నిలకడగా ఉన్నాయి.

రేపు స్టాక్‌మార్కెట్‌లు ప్రత్యేక ఒక గంట తెరచి ఉంచాలని స్టాక్ ఎక్స్ఛేంజి అధికారులు నిర్ణయించారు.

ప్రభుత్వ వివరణ

న్యూఢిల్లీ: రిజర్వు బ్యాంకువారు బ్యాంకు రేటును ఆరు శాతానికి పెంచడం వల్ల ప్రభుత్వరుణాలు ఇవ్వడంతో మార్పు వచ్చినట్టు భావించిరాదని ఆర్థిక శాఖ ప్రతినిధి ఒకరు వివరించారు.

బ్యాంకు రేటు హెచ్చింపువల్ల "ప్రయరిటీ" రంగానికి చెందిన ఎగుమతులు, ప్రాథమిక సంఘాలు, లఘు పరిశ్రమలు, ఆహార కార్పొరేషన్ లావాదేవీలలో ఏ విధంగానూ మార్పు రాదని ఆర్థికశాఖ ప్రతినిధి చెప్పారు.

పారివిద్యుత్ పరికరాల కర్మాగారంలో లాకౌట్ తొలగింపు

హైదరాబాద్, జనవరి 8

భారత భారీ విద్యుత్ పరికరాల కర్మాగారంలో లాకౌట్‌ను పూర్తిగా తొలగించినట్లు పోస్టర్ కార్యాలయంనుండి చెబుతున్న ఒక ప్రకటనలో నేడు తెలియజేసారు.

గత నెల 22వ తేదీ నుండి ఈ సంస్థలో పాక్షికంగా లాకౌట్ విధించిన సంగతి పాఠకులకు విదితమే.

ప్రధాని, తమిళనాడు ముఖ్యమంత్రిపై పరువు దావా హైకోర్టులో రిట్ దరఖాస్తు

మద్రాసు, జనవరి 8 (పి.టి.ఐ)

ప్రధానిగా శ్రీమతి ఇందిరాగాంధి, తమిళనాడుముఖ్యమంత్రిగా కరుణానిధి అధికారంలో ఉండటం రాజ్యాంగవిరుద్ధమని, వారు ఏ అధికారాలని అనుసరించి పదవులలో కొనసాగుతున్నారో తెలుపవలసినదిగా పెట్టుకున్న రిట్ దరఖాస్తును మద్రాసు హైకోర్టు నేడు అంగీకరించింది.

ఈ దరఖాస్తులను డివిజన్ బెంచివిచారించాలో లేక పూర్తి బెంచి విచారణలో నిర్ణయించవలసిన ఉత్తర్వు చేయడానికి ప్రధానన్యాయమూర్తికి పరిశీలనకు పంపిస్తారు.

ప్రధానిగా శ్రీమతి గాంధి తమిళనాడు ముఖ్యమంత్రిగా కరుణానిధి ఆపదవులను నిర్వహించడంతాత్కాలికత్వాలనే అభ్యర్థనను కోర్టువారు అంగీకరించలేదు

యూనస్ సలీమ్‌కు ఎమ్.ఆర్.కృష్ణకు పార్టీ టిక్కట్లు నిరాకరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 8

లోక్‌సభ అర్థాంతర ఎన్నికలకు ఆంధ్రప్రదేశ్‌నుండి నిలిచే అధికార కాంగ్రెస్ అభ్యర్థుల పేర్లను నిరవధికంగా వాయిదా పడినట్టు అయింది.

పార్టి అభ్యర్థులను ఎంపికచేసి అధికార కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీ బోర్డుకు అందచేయడానికి ప్రదేశ్ ఎన్నికల కమిటీ ముఖ్యమంత్రి కె. బ్రహ్మానందరెడ్డికి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు నరసారెడ్డికి అధికారాన్ని ఇచ్చింది.

శ్రీయుతులు బ్రహ్మానందరెడ్డి నరసారెడ్డి పట్టి ఎన్నికలలో నిలబెట్టే అభ్యర్థుల జాబితాను తీసుకొని ఢిల్లీకి వెళ్లివున్నారు. అభ్యర్థులవారు కేంద్ర నాయకులలో ఈ విషయాన్ని సంప్రతించుతారు

ముఖ్యమంత్రిగాని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులుగాని తాము ఎంపికచేసిన అభ్యర్థుల పేర్లను పెద్ద కేంద్రకలవలసిన అభ్యర్థుల పేర్లను ఏ ప్రాతిపదికపై సెలెక్ట్ చేసిందీ తెలియదు

రద్దయిన లోక్‌సభలో పార్టి సభ్యులుగా ఉన్నవారికే రాష్ట్రీయ అధికార కాంగ్రెస్ టికెట్లు కేటాయించడం జరిగే సంకేతాలు కనిపిస్తున్నవి. ప్రస్తుత అధికార కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులపై ప్రజలకు కాంగ్రెస్ కమిటీలలో తీవ్ర వ్యతిరేకత ఉండేపక్షంలో కాని లేక వారు స్వయంగా వచ్చే ఎన్నికలలో పోటి చేయదలచని పక్షంలో కాని కొత్తవారిని ఎంపిక చేసే అవకాశం ఉన్నది.

ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలలో అధికార కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపిక సమస్యగా తయారవలేదు కాని తెలంగాణా ప్రాంతం నుండి అభ్యర్థుల ఎంపిక మాత్రం క్లిష్టమైన వ్యవహారంగా మారినది. తెలంగాణాలో ప్రజాసమితినుండి తీవ్రమైన పోటిని అధికార కాంగ్రెస్ ఎదుర్కొనవలసి ఉంటుంది తెలంగాణ ప్రాంతంలోని 14మందిలోక్‌సభసభ్యులలో 10మంది అధికార కాంగ్రెస్ తెలంగాణా సమన్యపై అనుసరించుచున్న విధానానికి భిన్నంగా వ్యవహరించుచున్నందున ఆ పది స్థానాలకు కొత్త అభ్యర్థులను ఎంపిక చేయవలసి ఉన్నది.

తెలంగాణాప్రాంతం నుండి కేంద్రంలో ఉపమంత్రులుగా ఉన్న యూనుస్‌సలీమ్, ఎం. ఆర్. కృష్ణలకు మరుగా అధికార కాంగ్రెస్ కొత్త అభ్యర్థులను ఈ ఎన్నికలలో పోటికి ఎంపిక చేయవచ్చును. ఆదిలాబాద్, ఖమ్మం, మిర్యాలగూడెం పార్లమెంటరీ నియోజక వర్గాలకు లోక్‌సభలో ప్రాతినిధ్యం వహించిన అధికార కాంగ్రెస్ సభ్యులు ప్రత్యేక తెలంగాణాకు వ్యతిరేకంగా రాష్ట్రీ సమైక్యాన్ని కోరినందున ఈ ఎన్నికలలో పోటికి తిరిగి వారినే ఎంపికచేసే అవకాశం ఉన్నది ప్రత్యేక తెలంగాణా వాదానికి సమర్థించి ప్రజాసమితితో సహకరిస్తూ వచ్చిన పార్లమెంటు సభ్యులు అధికార కాంగ్రెస్ టికెట్టుకోసే ప్రస్తుతి పట్టాలు ఉండలేరు

నిజామాబాద్ పార్లమెంటరీ నియోజక వర్గంనుండి మాజీ శాసనసభ్యుడు ఎం. రామగోపాల్‌రెడ్డి, అధికారకాంగ్రెస్ లోక్‌సభ అర్థాంతరఎన్నికలలోనిలువదలుస్తున్న అయన ప్రత్యేక తెలంగాణా వాది కర్రధుని లోక్‌సభ సభ్యుడైన ఎం నారాయణ రెడ్డి ఎదుర్కొనవలసి ఉంటుంది కరీంనగర్ నియోజకవర్గంనుండి అధికార కాంగ్రెస్ శ్రీ జి. రామపతిరావును తన తరపునా నిలబెట్టవచ్చు.

హైదరాబాద్, సికిందరాబాద్ పట్టణ పార్లమెంటరీ స్థానాలకు అధికారకాంగ్రెస్ తగిన అభ్యర్థులను వెదకుకొనడం క్లిష్టమైన వ్యవహారం ఈ స్థానాలు రెండు ప్రత్యేక వాదులకు వెట్టినికోటల వంటివి. పరంగల్, నిర్మల్, మేడక్ పార్లమెంటరీ నియోజక వర్గాల విషయంకూడా అంతేనని అయినా ఈ మూడు నియోజక వర్గాలలో లోక్‌సభ అధికార కాంగ్రెస్ పోటికి

(మిగతా 2వ పేజీలో)

జనాభాలెక్కల సేకరణ వాయిదా

న్యూఢిల్లీ, జనవరి 8 (యు.ఎన్.ఐ)

అర్థాంతర ఎన్నికలవల్ల జనాభా లెక్కల సేకరణ కార్యక్రమాన్ని మార్చి నెలకు వాయిదా వేసారు.

ఫ్రాన్స్ బ్యాంకు రేటు తగ్గింపు

పారిస్, జనవరి 8 (రాయిటర్)

బ్యాంకు వడ్డీరేటును 7శాతం నుండి ఆరున్నర శాతానికి తగ్గిస్తూ ఫ్రాన్స్ నేడు ప్రకటించినది.

మైసూర్ విధానసభ అత్యవసర సమావేశానికై అభ్యర్థన

బెంగుళూరు, జనవరి 8 (పి.టి.ఐ.)

మైసూరు విధానసభలో ప్రతిపక్ష నాయకుడైన హెచ్. సిద్ధవీరప్ప [అధికార కాంగ్రెస్] విధానసభ అత్యవసర సమావేశాన్ని ఏర్పాటుచేసి బలాని నిరూపించుకొనవలసినదిగా ముఖ్యమంత్రి హెచ్. సిద్ధవీరప్పను కోరారు

ముఖ్యమంత్రి విధానసభలో మెజారిటిని కోల్పోయారని పత్రికలవారికి సిద్ధవీరప్ప తెలిపారు.

బెంగుళూరు కార్పొరేషన్ మేయరు ఎన్నిక వాయిదా

బెంగుళూరు కార్పొరేషన్‌కు కొత్తగా ఎన్నికయిన సభ్యుల పేర్లను ప్రభుత్వ గజెట్‌లో ఇంతవరకు ప్రచురించనందున నేడు జరగవలసిన మేయరు డిప్యూటి మేయర్ ఎన్నికలు వాయిదా పడినవి

లోక్‌సభ ఎన్నికలలో పోటీ చేయడం లేదని సంజీవయ్య ప్రకటన

ప్రస్తుతం అధికార కాంగ్రెస్‌తో అనుకూల వాతావరణం ఉన్నదని వివరణ

హైదరాబాద్, జనవరి 8 (పి.టి.ఐ.)

దేశం మొత్తంలో శ్రీమతి ఇందిరా గాంధికి అనుకూలమైన రాజకీయ వాతావరణం ఉన్నదని కేంద్ర కార్మిక శాఖ మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నేడిక్కడ అన్నారు.

అయితే రానున్న అర్థాంతర ఎన్నికలలో తాను పోటి చేయబోవడం లేదని విలేకరులతో మాట్లాడుతూ ఆయన చెప్పారు.

శ్రీ సంజీవయ్య గత ఎన్నికలలో కర్నూలు లోక్‌సభ నియోజకవర్గం నుండి పోటి చేసి ఓడిపోయారు.

తన గౌరవాన్ని పునఃప్రతిష్ఠించు కోవడానికి ఎన్నికలలో పోటిచేయాలని తనకు ఉన్నప్పటికి కేంద్ర నాయకులు అందుకు సుముఖంగా లేరని ఆయన చెప్పారు.

నెల్లూరు, కర్నూలు జిల్లాలనుండి తిరుపతినుండి పోటి చేయవలసినదనికోరు తూ ఆయనకు అనేక లేఖలు, టెలిగ్రాములు కూడా వచ్చాయి. ఆ ప్రదేశాలనుండి ప్రతినిధులుకూడావచ్చి ఆహ్వానించారు.

అభిప్రాయవర్గం ఒప్పుకునే పక్షంలో తాను కర్నూలు నియోజకవర్గంనుండే పోటిచేయగలనని శ్రీ సంజీవయ్య స్పష్టం చేసారు.

తాను తిరుపతినుండి పోటిచేయనున్నట్టు కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలను శ్రీ సంజీవయ్య త్రోసిపుచ్చారు

శ్రీ సంజీవయ్య ప్రస్తుతం రాజ్యసభ సభ్యులు.

బహ్మానందరెడ్డి, చెన్నారెడ్డి నేడు ఢిల్లీకి పయనం

న్యూఢిల్లీ, జనవరి 8 (పి.టి.ఐ)

తెలంగాణా నియోజక వర్గాలనుండి లోక్‌సభకు పోటిచేసే కాంగ్రెస్ అభ్యర్థులను గురించి రేపు ఇక్కడ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ రాష్ట్రీయ నాయకులతో చర్చిస్తారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, ప్రజాసమితి నాయకుడు డాక్టర్ చెన్నారెడ్డి రేపు ఇక్కడికి వస్తున్నారు.

తెలంగాణాలో అన్ని నియోజకవర్గాల నుండి ప్రజాసమితి అభ్యర్థులు పోటి చేయడానికి నిర్ణయమైన దృష్ట్యా రేపు తిరిగి చర్చలు జరుగుతున్నాయి.

లోక్‌సభకు పటౌడి నవాబు పోటి

న్యూఢిల్లీ, జనవరి 8 (యు.ఎన్.ఐ.)

హర్యానాలోని గుర్గావ్ నియోజకవర్గం నుండి ప్రముఖ క్రికెట్ ఆటగాడు పటౌడి నవాబ్ లోక్‌సభకు పోటి చేస్తారు.

లోక్‌సభకు పోటి చేయడంలేదని ఫాస్కర్‌గిరి వివరణ

న్యూఢిల్లీ, జనవరి 8 (యు.ఎన్.ఐ)

రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరి కుమారుడు శ్రీ వి. ఫాస్కర్‌గిరి నేడొక ప్రకటనలో తాను లోక్‌సభకు పోటి చేయడంలేదని స్పష్టం చేశారు

లోక్‌సభకు ఢిల్లీలోని ఏదైనా నియోజక వర్గంనుండి పోటి చేయాలని సూచించిన మిత్రులకు, సంస్థలకు ఆయన అభినందనలు తెలిపారు. జాగ్రత్తగా ఆలోచించిన మీదట ఇప్పుడు ఎన్నికలలో పోటి చేయక పోవడమే మంచిదన్న నిర్ణయానికి వచ్చామన్నారు.

లోక్‌సభ ఎన్నికలలో పోటి చేయడంలేదని సంజీవయ్య

(ప్రస్తుత అధికార కాంగ్రెస్ అభ్యర్థులు నిలబడుతున్నారు)

న్యూఢిల్లీ, జనవరి 8 (పి.టి.ఐ)

తెలంగాణా నియోజక వర్గాలనుండి లోక్‌సభకు పోటిచేసే కాంగ్రెస్ అభ్యర్థులను గురించి రేపు ఇక్కడ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ రాష్ట్రీయ నాయకులతో చర్చిస్తారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, ప్రజాసమితి నాయకుడు డాక్టర్ చెన్నారెడ్డి రేపు ఇక్కడికి వస్తున్నారు.

తెలంగాణాలో అన్ని నియోజకవర్గాల నుండి ప్రజాసమితి అభ్యర్థులు పోటి చేయడానికి నిర్ణయమైన దృష్ట్యా రేపు తిరిగి చర్చలు జరుగుతున్నాయి.

హీరా ఎక్స్‌ప్రెస్‌లో రైల్వే అధికారికి కత్తిపోట్లు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 8

దక్షిణ మధ్య రైల్వే డిప్యూటి చీఫ్ వికలిస్ అధికారి కె. సూర్యనారాయణపై గత రాత్రి హీరా ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణిస్తుండగా ఒక దుండగీడు కత్తితో పొడిచాడు.

రైల్వే ప్రతినిధి కథనాన్ని అనుసరించి ఆయనకు పక్కటెముకలపై రెండు పోట్లు కత్తిపోట్లు తగిలాయి. తాలాగుడా రైల్వే ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం చేర్చిన శ్రీ సూర్యనారాయణ కోలుకుటున్నారు.

సూర్యనారాయణను కత్తితో పొడిచిన వ్యక్తి పేరు ప్రకాశ్. ఆయన వీజాగుకు చెందిన పి. యు. సి. విద్యార్థి రైలు నిలిం దరాబాద్ ప్లాట్ ఫారం నుండి బయట దేకిన స్వల్ప కాలానికి నిన్న సూర్యనారాయణపై ఈ దాడి జరిగినది.

హీరా ఎక్స్‌ప్రెస్‌లో సూర్యనారాయణ మొదటి తరగతి బోగీలో బాటపేట పెట్టుకుంటూ అదే పెట్టెలో ఈ నిందితుడు ఎక్కి డబ్బు ఇవ్వమని అడుగగా సూర్యనారాయణ నిరాకరించడంలో కత్తితో పొడిచాడు సూర్యనారాయణ వెంటనే అలారం గొలుసు లాగగా రైలు ఆగింది. మిగతా బోగీల లోని ప్రయాణికులు వచ్చి విచారించే లోగా నిందితుడు ప్రయాణిస్తున్న రైలు నుండి దూకి పారిపోయాడు.

రైల్వే పోలీసు వారు ఈ సమాచారం అందగానే బోగీలు లేని ఇంజనులో వెళ్ళి వర్కుపల్లి పట్కేశ్వర్ మధ్య నిందితుని పట్టుకున్నారు. పట్కేశ్వర్ వద్ద సూర్యనారాయణను నిందితుడు తన ప్రయాణాన్ని సాగించాడు.

ఈనెల 15న ఒరిస్సా అసెంబ్లీ సమావేశం

ముఖ్యమంత్రి సూచనపై గవర్నర్ ఉత్తర్వు

భువనేశ్వర్, జనవరి 8 [పి. టి. ఐ]

ముఖ్యమంత్రి సింగ్‌దేవ్ సూచనపై ఈ నెల 15వ తేదీ నుండి ఒరిస్సా విధాన సభ సమావేశాలను నిర్వహించేటట్లు గవర్నర్ డాక్టర్ ఎస్. ఎస్. అన్సారీ నేడు ఒక ఉత్తర్వు చేసారు.

విధాన సభలో బలాబలాలు తెల్సుకోవడానికి నిర్ణయించుకొని స్వతంత్ర పార్టికి చెందిన ముఖ్యమంత్రి శ్రీ సింగ్‌దేవ్ ఆ సూచన చేసారు.

140 మంది సభ్యులు కల విధాన సభలో స్వతంత్ర పార్టి సభ్యుల సంఖ్య 49 మాత్రమే ఉన్నది. అయితే కొన్ని పార్టిల వారు లేదా కొన్ని వర్గాల వారు తక్కిన కొంత మంది సభ్యులు తమకు బలపరచ గలరని భావిస్తున్నాననీ, అంతే కాక పార్టీ విరాయింపులతో మెజారిటి సంపాదిస్తామనే ఉద్దేశ్యం తమకు లేదని శ్రీ సింగ్‌దేవ్ చెప్పారు.

పొగాకు వ్యవహారాల బోర్డు ఏర్పాటుపై కేంద్రం పరిశీలన

న్యూఢిల్లీ, జనవరి 8 (యు.ఎన్.ఐ)

పొగాకు వ్యవహారాలబోర్డు ఏర్పాటుచేసే విషయమై కేంద్రం తీవ్రంగాయోచిస్తున్నది.

గతనెలలో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కె. రఘురామయ్య రాష్ట్రపర్యటన సందర్భంగా అనేకమంది పొగాకు ఉత్పత్తిదారులు మంత్రికి విజ్ఞప్తిచేసారు.

బోర్డు ఏర్పాటువిషయమై కేంద్రఆహార శాఖ పరిశీలిస్తున్నదనీ ఆహారశాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్‌అలీఅహమద్ కేంద్ర మంత్రి రఘురామయ్యకు తెలిపారు.

నగరంలో ఉష్ణాంశ

గరిష్ఠ ఉష్ణోగ్రత — 27
కనిష్ఠ ఉష్ణోగ్రత — 18

కాంగ్రెస్ అభ్యర్థులకు ఒకే ఎన్నికల చిహ్నం ఉండకపోవచ్చు

న్యూఢిల్లీ జనవరి 8 (యు.ఎన్.ఐ)

లోక్‌సభ అర్థాంతర ఎన్నికలలో అధికార కాంగ్రెస్ అభ్యర్థులకు కాని, ప్రతిపక్ష కాంగ్రెస్ అభ్యర్థులకు కాని దేశవ్యాప్తంగా ఒకే ఎన్నికల చిహ్నం లభించదని ఎన్నికల కమిషన్‌కు సన్నిహిత వర్గాలవారు చెప్పారు.

ఎన్నికల చిహ్నాల కేటాయింపుఉత్తర్వు క్రింద గుర్తింపు పొందిన పార్టీలకి ఎన్నికల చిహ్నాలను కేటాయించడానికి అవకాశమున్నదని వారన్నారు. 'కాంగ్రెస్ చీలిపోయిన తరువాత ఉభయవర్గాలు "కాడిజోడెద్దు"ల చిహ్నం కోసం దరఖాస్తులు పెట్టాయి. ఎన్నికల కమిషనర్ యీ వివాదంలో ఒక నిర్ణయం గైకొనే వరకు ఉభయ కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులను ఇండిపెండెంట్లుగానే పరిగణిస్తారు. వారు ఆయా నియోజక వర్గాలలో కేటాయించకుండా మిగిలిన చిహ్నాలలో ఏదో ఒక దానిని ఎంచుకోవాలి.

జగజీవన్‌రామ్ ఆరోగ్యం మెరుగు

న్యూఢిల్లీ, జనవరి 8 (పి. టి. ఐ)

రక్షణ మంత్రి శ్రీ జగజీవన్‌రాం ఆరోగ్యం మెరుగు పడినట్టు ఆయన కుటుంబ సభ్యులు ఒకరు నేడు తెలిపారు. శ్రీ రామ్ గత రెండు రోజులుగా అనారోగ్యంగా ఉన్న విషయం పాఠకులకు విదితమే.

మీర్జా అఫ్జల్ బేగ్ జమ్ము-కాశ్మీర్‌కు రాకుండా నిషేధం

న్యూఢిల్లీ, జనవరి 8 (పి.టి.ఐ)

నేషనల్ కాన్ఫరెన్స్ నాయకుడు మీర్జా అఫ్జల్ బేగ్‌ను జమ్ము-కాశ్మీర్‌లో ప్రవేశించకుండా రాష్ట్రీ ప్రభుత్వం నిషేధపు ఉత్తర్వులను ప్రకటించింది.

శ్రీ బేగ్ రోడ్డు మార్గాన శ్రీనగర్‌కు వస్తుండగా ఆయనకు ఈఉత్తర్వును అందజేసారు.

ఉత్తర్వు అందుకున్నతర్వాత శ్రీ బేగ్ ఢిల్లీకి తిరుగు ప్రయాణం సాగించారు.

వినోబాభావే అనారోగ్యం

వార్ధాగంజ్, జనవరి 8 [పి.టి.ఐ]

ఆచార్య వినోబాభావే గత నాలుగు రోజులుగా జ్వరం, దగ్గుతో అస్వస్థులుగా ఉన్నారు. పందు తీసుకోవడానికి ఆయన అంగీకరించారు.

ముగ్గురు డాక్టర్లు ఆచార్య భావేను పరీక్షించి, విశ్రాంతి తీసుకోవలసిందిగా సలహా ఇచ్చారు.

వినోబా భావే ఆరోగ్యం గురించి ఆందోళనకే అవకాశంలేదని డాక్టర్లు తెలియజేసారు.

ప్రతిపక్ష కాంగ్రెస్ ఆధ్వర్యానగల సంఘటనలో స్వతంత్రపార్టీ చేరిక

మద్రాసు, జనవరి 8 (పి.టి.ఐ)

ప్రతిపక్ష కాంగ్రెస్, జనసంఘ్, ఎస్. ఎస్. పి లతో ఏర్పడిన ఐక్యసంఘటనలో చేరడానికి స్వతంత్ర పార్టీ జాతీయ కార్యవర్గం నేడు నిర్ణయించినది.

ఈ ఐక్యసంఘటన ఏ పరిస్థితులలోను కమ్యూనిస్టులతో ఎన్నికలపొత్తు కుదుర్చుకోబోదని ఈనెల 6వ తేదీన ప్రతిపక్ష కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప చేసిన ప్రకటనను పురస్కరించుకొని ఈ నిర్ణయానికి వచ్చినట్టు కార్యవర్గం వీక్షగ్రీకరించగా ఆమోదించిన ఈ తీర్మానంలో పేర్కొన్నారు.

ప్రస్తుత పరిస్థితిలో రాజ్యాంగానికి ముప్పు వాటిల్లనున్న దృష్ట్యాను, జాతీయ ప్రయోజనాల దృష్ట్యాను, ఎన్నికల అనంతరం వెంటనే ప్రస్తుత ప్రభుత్వాన్ని మార్చవలసిన అవసరం ఉన్నదని భావించి జాతీయ కార్యవర్గం ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

1970 వ సంవత్సరం జూన్ నెలలో కాంగ్రెస్ ఆమోదించిన తీర్మానం ప్రాతిపదికగా ప్రజాస్వామ్య ఐక్యసంఘటన ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనపట్ల తీవ్ర అసంతృప్తి ఉన్నదని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

అయితే అనుకోకుండా కొత్త పరిణామాలు వచ్చిపడినప్పుడు జాతీయ కార్యవర్గాన్నిసంప్రదించాలనిపార్టిఅధ్యక్షుడు శ్రీ మసాని కోరడం సబబైనదేనని కూడా కార్యవర్గం అభిప్రాయపడినది.

సమగ్రమైన ఎన్నికల సర్దుబాటుకు పార్టి కృషిచేస్తున్నప్పటికి ఇటువంటి ప్రతిపాదన ఆమోదయోగ్యమైనది కాదని కూడా తీర్మానంలో వెల్లడించారు.

మావటిని చంపిన ఐరావతం

మధురై, జనవరి 8 (యు.ఎన్.ఐ)

ఇక్కడి మీనాక్షి అమ్మవారికి చెందిన ఐరావతం గతరాత్రి మావటిని చంపివేసినది.

వైకుంఠ ఏకాదశి సందర్భంగా మామూలు ప్రకారం ఉత్సవ కార్యక్రమాలలో తమిళనాడు పాల్గొన్నది

అయితే దాన్ని ఉన్న అలంకరించడం తొలగిస్తుందేమో అనుకోకుండా కోపోద్రిక్తమైన ఆ ఏనుగు మావటిని తొండంతో నేలకుకొట్టి చంపివేసినది

ఉత్సవ సందర్భంగా గుమిగూడిన భక్తులు చిందరవందరగా పరిగెత్తారు వీధిలో కొందరికి స్వల్పగాయాలు తగిలాయి.

కాంగ్రెస్ ఎన్నికల గుర్తు కేసులో ఫిబ్రవరి మొదటి వారంలోగా తీర్పు

న్యూఢిల్లీ, జనవరి 8 (యు.ఎన్.ఐ)

కాంగ్రెస్ ఎన్నికల గుర్తు కేసులో ఫిబ్రవరి మొదటివారంలోగా తీర్పు రాగలదని ఎన్నికల కమిషనర్ శ్రీ సేషన్ నేడు తెలియజేసారు.

నేటినుండి కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు సమావేశాలు

న్యూఢిల్లీ, జనవరి 8 (పి.టి.ఐ)

లోక్‌సభకు అభ్యర్థుల నిర్ణయించడానికి గాను అధికారకాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీ బోర్డు రేపటినుండి వరుసగా సమావేశాలు జరుపుతుంది.

పార్టి అధ్యక్షుడు శ్రీ జగజీవన్‌రామ్ ఆరోగ్యపరిస్థితి బాగావరుసమెరుగైనందున ఆయనకూడా సమావేశాలలో పాల్గొంటారు.

జనవరి 14వ తేదీ లోగా అభ్యర్థుల ఎంపిక కార్యక్రమాన్ని బోర్డు పూర్తి చేయవలసి ఉంది.

పద్మాచలం మార్గంలో గూడ్సురైలుప్రమాదం

హైదరాబాద్, జనవరి 8 (పి.టి.ఐ)

మాపాడు-ఆలింపకొండ స్టేషన్లమధ్య నేడిక్కడ ఒక గూడ్స్ రైలుకి చెందిన ఐదు వ్యాగన్లు తంత్రంయిన్ల, ఆయ్యాగన్లు పట్టాలు తప్పినప్రమాదం కారణంగా భద్రాచలం నిజాంపాలెం మీటర్‌గేజ్ విభాగంలో రైళ్ళ రాకపోకలకు అంతరాయం కలిగింది.

ప్రమాదంలో ఎవరూ గాయపడలేదు.

పంచాంగం

శనివారం, జనవరి 9

స్వస్తిశ్రీ చాంద్రమాన సాధారణనామ సంవత్సర పుష్యశుక్ల త్రయోదశి సాయం గం॥ 5-38 ని॥ల వరకు తదుపరి చతుర్దశి. మృగశిర రాత్రి గం॥ 9-5 ని॥ల వరకు. తర్వాత ఆర్ద్ర. వర్జ్యం ఉదయం గం॥ 8-57 ని॥ల నుండి గం॥ 10-36 ని॥ల వరకు.

దినమంతయు సర్వసాధారణముగా శుభము.

ఉదయము ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్పెక్యులేషన్‌కూ, క్రీడారంగ సంబంధ విషయములకూ, గృహ వసతియందు మార్పులకూ వ్యాపార సంబంధ విషయములకూ శుభము.

మధ్యాహ్న సాయంన సమయములు వ్యాపారపు ఒప్పందములకూ, గృహములు కూములు కొనుగోలు చేయుటకూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్పెక్యులేషన్‌కూ, బహిరంగ సభలకూ శుభము.

వ్యాపార రంగం:- వెండి బంగారములు, యథాతథముగా నుండును. కూనెలూ, ఊనెగింజలూ, ప్రత్తి, జనవనార స్థాకులు, షేర్ల ధర హెచ్చును.

ఆంధ్రభూమి

శనివారం, 9 జనవరి 1971

రానున్న ఎన్నికలు: వోటర్లకు అగ్నిపరీక్ష-(4)

ఇటు వోటర్లు;-అటు అభ్యర్థి;-ఎన్నికలలో పాల్గొనేది వాళ్ళిద్దరేనిన "ప్రజాస్వామ్య శాస్త్రం" అటుంది;-వాస్తవానికి అది కృతయుగం నాటి భావన;-సమకాలీన ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉభయులూ నిష్సహాయులు;-మేధావులూ, రాజకీయనేతలూ కాదంటారు;-తనకు నచ్చిన "అభ్యర్థి"కి స్వేచ్ఛగా మరొకరి ప్రమేయం లేకుండా వోటువేసే అవకాశం వోటరుకూ పార్టీ "ముద్ర"లను అధిగమించి, ఇండిపెండెంటుగా ఎన్నికకు నిలబడే హక్కు ప్రతి వయోజనుడికీ ఉన్నాయిగదా అంటారు.

యథార్థాలనేవి విచిత్రంగా "భరతనాట్యం' చేస్తాయి;-వోటరూ, అభ్యర్థీ నిస్సహాయులు;-ప్రత్యక్షముగా కనబడుతున్న సత్యమిది;-స్వేచ్ఛకు అవరోధాలు లేనిమాట అంతకన్నా నిజం;-ఐతే,తర్కశాస్త్రం యిలాంటి సమస్యల అవగాహనకు పనికిరాదు;-చిన్న ఉదాహరణ:-మన రాజ్యాంగంలో పొందుపరచిన "ప్రాథమిక-హక్కుల" అధ్యాయాన్ని చదివితే. ప్రతి పౌరుడూ ఆనందంతో పరవశించి; తనను మించిన స్వేచ్ఛాజీవి జగత్తులో లేదనుకుంటాడు,-తన అదృష్టాన్ని తలుచుకుని మురిసిపోతాడు;-అంతవరకే ఆనందించాలి;-చిన్న హక్కును అనుభవించడానికి కూడా ఎంత మూల్యం చెల్లించాలో,-ప్రయత్నిస్తేగాని తెలియదు.

అదే సూత్రం వోటరుకూ, అభ్యర్థికీ నిండుగా వర్తిస్తుంది;-స్థూలదృష్టికి కనబడని అనేకానేక బంధనాలున్నాయి;-ఎన్నికకు నిలబడే అభ్యర్థికి "పార్టీ" సహాయం, ధనబలం, బహుళసంఖ్యలో సహచరులూ, అనుచరులూ, కార్యకర్తలూ, విధిగా అవసరం;-వోటరుకు చాలా మొహమాటాలుంటాయి;-కానుకలుంటారు;-తనకు జన్మలో బోధపడని అనేకానేక విషయాలుంటాయి;-ఫలానా అభ్యర్థి ఎన్నికలో ఎందుకు పోటీచేస్తున్నాడు?-అధికారమూ వదవీ కాంక్షిస్తున్నాడని తెలుసును;-ఇతర ఆశయాలేమిటి?-విభిన్న స్వరమేళ ఎంత ఓర్మితో ఆలకించినా గజిబిజిగా ఏవేవో నినాదాలు మినహా, తన కర్తవ్యాన్ని సుబోధకం చేసే సహాయం దొరకదు.

ఒక లోక్‌సభ నియోజకవర్గంలో సగటున రెండుమూడు లక్షల వోటర్లుంటారు;-అందరినీ. వ్యక్తిగతంగా కలుసుకుని ఆశయాలను వివరించడం ఎటువంటి అభ్యర్థికైనా అసాధ్యం;-మూడు నాలుగు వందల గ్రామాలుంటాయి;-అన్నింటినీ సందర్శించడం మానవసాధ్యం కాదు.

మహానగరాలూ, సాదా నగరాలూ, పట్టణాలూ, వాటినంగతి అటుంచుదాము;-గ్రామసీమలలో కనీసం 80 శాతంప్రజలు 'వెనుక బడిన తరగతులకు'' చెందిన వారు;-వాళ్లను "పెత్తందారులు" శాసిస్తారు;-ఎన్నో అనుబంధాలు ఉభయవర్గాలమధ్యా పెనవేసుకుంటాయి;-సామ్యవాదమూ, రాజభరణాలూ, బ్యాంకుల జాతీయకరణా, "సెక్యులర్ విధానమూ"-అవన్నీ వాళ్ల నిత్యజీవితానికి సంబంధంలేని గొడవలు;-కులాల విభజన రేఖలున్నాయి;-గ్రామ పెత్తందార్ల "బలం" ఉంది;-గ్రామ సర్పంచ్‌గారిని ధిక్కరిస్తే, జీవనం గడవదు;-వడ్డీకి రుణంఇచ్చిన షావుకారుగారి ఆజ్ఞను ధిక్కరిస్తే మరీబాధ;-ఉగ్రవాదపార్టీ స్థానిక నాయకుడిని అనుసరించాలి;-ఎదురు తిరిగితే "విప్లవం" రాదు సరిగదా, సాటివారితో శత్రుత్వాలొస్తాయి.

గ్రామసీమలలో వోట్లను జమచేసే "మేస్త్రీలు" ఉంటారు-వాళ్లకు ఎన్నికలు "కామధేనువుల" వంటివి;-వాళ్లను ఆశ్రయిస్తే "బీడీ ఖర్చులు" దొరుకుతాయి.

అది వోటర్ల పరిస్థితి;-మన ప్రజాస్వామ్య దుస్థితి.

అభ్యర్థులకు "పార్టీ" టికెట్లు కావాలి;-ధనం మరిమరీ అవసరం;-పెత్తందార్ల అండదండలు అమూల్యమైనవి;-ప్రతి పార్టీకీ హంగుదార్లున్నారు;-పార్టీలు కలిస్తే, హంగుదార్లు ఏకమవుతారు;-జనావళిని అటూయిటూ తరలించగలరు;-గ్రామాలలో ఐదుగుజీవులకు నుయ్యి, చెరువు, అరువు, ఎరువు, భజనమందిరం,-మొదలైనవి త్వరగా లభించడానికి "ఎన్నికల పుణ్యకాలాన్ని" మించిన తివ్వతరుణం లేదు. హంగుదార్లకు కోర్కెలుంటాయి;-బావ మరదులకు ఉద్యోగాలు, అన్నదమ్ములకు లైసెన్సులు, పెర్మిట్లు చిటికెలో దొరుకుతాయి.

మన పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో,వోటర్లను కొన్ని ప్రలోభాలూ, భయాలూ, గట్టిగా బంధించాయి;-పార్టీ అభ్యర్థులకు "టికెట్" దొరకాలంటే పదిమంది రాష్ట్రనాయకులఅనుగ్రహమూ, నలుగురైదుగురు కేంద్రఅధినాయకుల ప్రసన్నతా,చాలును;-ఫలానా నియోజకవర్గం ప్రజలకు ఫలానాఅభ్యర్థి ఎంతవరకూ ప్రాతినిధ్యం వహించగలడు?-జనావళి ఆయనను అభిమానిస్తున్నారా?—అవి ముఖ్యాంశాలుకావు;-జెండా, పార్టీ, మధుర నినాదాలు, అగ్రనాయకుల ఉపన్యాసాలు, మేళతాళాలు, ప్రదర్శనలు, ఊరేగింపులు,-వాటి ప్రభావం ఎక్కువ.

ఇకపోతే స్థానిక సమస్యలుంటాయి;-ప్రత్యేక తెలంగాణా అర్థంకావాలి;-ఉక్కు కర్మాగారాన్ని స్థాపించి తీరాలి;-అలాంటి సమస్యలు తీసుకుని ఉద్వేగాలు పెంచవచ్చును.

ఆదర్శాల సంఘర్షణా, రాజకీయ, ఆర్థిక సమస్యల వివరణా, పరిష్కారమార్గాల ఎంపికా, చర్చలూ, పరిశీలనా,-వాటికి చోటు లేదు, ప్రాముఖ్యం లవలేశమూ లేదు;-వాటికిప్రవేశావకాశం వాంఛనీయంకాదని అన్నిపార్టీలూ గ్రహించాయి.

ప్రజాస్వామ్య వికాసానికీ, అచంచల ప్రతిపాదికకూ, నిరక్షరాస్యులు ప్రతిబంధకముగా పరిణమించారనీ, గ్రామాలలో కనీసం ప్రాథమికస్థాయివరకూ విద్యావ్యాప్తి అవసరమనీ పాలకులూ,మేధావులూ పదేపదే హెచ్చరిస్తున్నారు;-విద్యా వ్యాప్తితో పాటు అదే నిష్పత్తిలోప్రజాస్వామ్య విలువలకు బలం చేకూరుతుందంటున్నారు.

మొదటి పంచవర్ష ప్రణాళిక పథకాన్ని తయారుచేసినప్రతిభావంతులు, ప్రణాళికాగ్రంథం అవతారికలో,సదరు అంశాన్నినొక్కివక్కాణించారు.[1952 సంవత్సరం డిసెంబరు 2వ తేదీ]-దేశంలో 80 శాతం ప్రజలు నిరక్షరాస్యులుగా ఉన్నంతవరకూ, ప్రజాస్వామ్యం కుంటినడక నడుస్తుందన్నారు.

నిజమేనా?-ప్రాథమికవిద్య అభ్యసించినంతమాత్రాన అన్ని విలువలూ నశించిన నేటి నీతిబాహ్య రాజకీయ హల్లీసకాన్ని ప్రజలు ఎదుర్కొని, నాయకులను ఒక దారికి తీసుకురాగలరా?

చేదుగా ఉన్నా యథార్థాన్ని నిష్పాక్షికులందరూ గమనిస్తున్నారు;-అంగీకరిస్తున్నారు;-అనంత రోచిర్నిహంతో ప్రకాశిస్తున్న రాజకీయనాయకులూ, మేధావులూ, నేటి అయోమయాన్ని తిలకిస్తే, కారణాలను పరిశీలిస్తే, నేటి అరాచకాన్ని సృష్టించినవారు నిరక్షరాస్యులు ఎంతమాత్రమూ కారని అంగీకరించి తీరాలిగదా?-విద్యావంతులైన రాజకీయ నాయకులూ, మేధావులూ, వాళ్లే అసలు నేరస్థులు;-చదువుకూ, సంస్కారానికీ సంబంధంలేదు;-చదువురాని గ్రామీణులు దేశాన్ని ప్రేమిస్తున్నారు;-ఎనలేని త్యాగాలు చేస్తున్నారు;-వారు నాగరికులు కారు;-ఐతే, యింకొకవిధంగా ఆలోచిస్తే, నమ్యక్‌దృష్టితో యథార్థాన్ని అంగీకరిస్తే, వాళ్లే నిజమైన నాగరికులు;-కృత్రిమ విలువలను ఆరాధించడంలేదు;-రాజకీయ స్వప్రయోజనపరుల బారినుండి దేశాన్ని వాళ్ళు మాత్రమే ఎన్నటికైనా రక్షించగలరు;-రానున్న ఎన్నికలలో వారే అత్యధిక సంఖ్య వోటర్లు;-హరికి నిజానిజాలు తెలియాలి;-నిష్పాక్షికదేశాభిమానులు వారికి యథార్థాలన్నింటినీ వివరించాలి;-నేటి ధూళిధూసరిత సమయంలో దేశాభిమానుల పవిత్ర కర్తవ్యమిది.

పౌరుల స్వేచ్ఛకు భంగంలేని రీతిలో సంస్కరణల అమలుకు పరిశీలన

కామన్వెల్త్ న్యాయశాఖ మంత్రుల సమావేశాన్ని ప్రారంభిస్తూ ఉపరాష్ట్రపతి పాఠక్ సూచన

న్యూఢిల్లీ, జనవరి 8 (యుఎన్‌ఐ,పిటిఐ)

సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయం లభించే సామాజిక వ్యవస్థ ఏర్పాటుకు ప్రస్తుత రాజ్యాంగంలోని అంశాలేవైనా అవరోధంగా ఉంటే ఇక వాటిని అధిగమించడానికి రాజ్యాంగాన్ని సవరించడమే మార్గమని ఉపరాష్ట్రపతి జి. ఎస్. పాఠక్ అన్నారు.

అయితే ఎంతవరకూ, రాజ్యాంగాన్ని సవరించవచ్చుననే విషయాన్ని న్యాయశాఖ మంత్రులు పరిశీలించాలని ఆయన అన్నారు.

కామన్‌వెల్తు దేశాల న్యాయశాఖ మంత్రుల సమావేశాన్ని నేడు ఇక్కడ ప్రారంభిస్తూ ఆయన పైవిధంగా చెప్పారు.

రాజ్యాంగం ప్రకారం పౌరులకు లభించిన స్వేచ్ఛకు భంగం కలుగని రీతిలో సాంఘిక సంస్కరణలు ప్రవేశపెట్టటానికి శాసనాలు రూపొందించడానికి సంబంధించిన న్యాయశాఖ మంత్రులు సూచనలు చేయాలని ఆయన కోరారు.

కాచిగూడ జూనియర్ కాలేజి షెడ్యూల్ తరగతుల విద్యార్థి సంఘం

హైదరాబాద్, జనవరి 8

కాచిగూడా జూనియర్‌కాలేజి షెడ్యూలు తరగతుల విద్యార్థుల సంఘం ఎన్నికలు ఇటీవల జరిగాయి.

కార్యవర్గానికి తక్రిందివారు ఎన్నికైనారు

అధ్యక్షుడు శ్రీ ఎమ్. దశరథరావు. ఉపాధ్యక్షుడు శ్రీ బి. లక్ష్మీనారాయణ ప్రధాన కార్యదర్శి వై. పరమేశ్వర్.

ఇంకా ఏడుగురు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

రష్యా ప్రతినిధివర్గం నగర సందర్శన

హైదరాబాద్, జనవరి 8 [పి.ఎన్ ఎస్]

సోవియట్ యూనియన్ సాంస్కృతిక బృందం ఇటీవల నగరాన్ని సందర్శించారు.

సోవియట్ యూనియన్ విద్యాశాఖ అధికారి డాక్టర్ వి కె. రోజోవ్. డిప్యూటి విద్యాధికారి నికొలొవెనా, జీవశాస్త్రం రసాయన శాస్త్ర అధ్యాపకుడు వసిలీ మట్‌లీవీచ్ ఈ బృందంలో ఉన్నారు

వీరివెంట దుబాసీ శ్రీ అబ్దుల్ ఖనోవ్, ఎన్.సి ఇ.ఆర్ టి. అధికారి శ్రీ గురుముఖ్‌సింగ్ కూడా ఉన్నారు.

సోవియట్ యూనియన్‌లో దేశసమైక్యతా విద్యావంతులైన వారికి నిరుద్యోగం విద్యార్థులలో క్రమశిక్షణా రహిత్యంవంటి సమస్యలు లేవని ఇక్కడి సమైక్యతా శిబిరంలో పాల్గొన్న బాలికలనుద్దేశించి ప్రసంగిస్తూ అన్నారు.

ఉభయదేశాల విద్యా విధానంలో పోలికలున్నాయని రాష్ట్ర విద్యాధికారి శ్రీ ప్రభావరెడ్డి ఈ సందర్భంలో ప్రసంగిస్తూ అన్నారు.

సోవియట్ యూనియన్‌లోని విద్యా విధానానికి ఆంధ్రప్రదేశ్‌లోని విద్యా విధానానికి గల పోలికలను గురించి వివరించేందుకు ఈ ప్రతినిధి వర్గం ఇక్కడికి రావడంలోని ప్రధాన ఉద్దేశమని రోజోవ్ తెలిపారు

విద్యార్థుల శిబిరాలను నిర్వహిస్తున్నందుకు ఎన్.సి.ఇ.ఆర్ టి. అధికారులవట్ల ఆయన హర్షాన్ని వ్యక్తపరిచారు.

ఈ ప్రతినిధివర్గం గోలకొండలోని సెంట్రల్ స్కూలును, హైదరాబాద్ పబ్లిక్ స్కూలును సందర్శించారు.

ఎగ్జిబిషన్‌లోని స్టాల్సు అన్నింటినీ వీరు సందర్శించారు.

గోలకొండకోట, కుతుబ్‌షాహి గోరీలు, చార్‌మినార్: సాలార్‌జంగ్ మ్యూజియం మొదలైన వాటిని ఈ ప్రతినిధివర్గం సందర్శించినది.

తాత్కాలిక ఉద్యోగులను భూమిపరచాలని ఎస్. జి వోల ఆందోళన

హైదరాబాద్, జనవరి 8

8,700 మంది తాత్కాలిక ఎస్. జి. ఓ. ల ఉద్యోగాలను క్రమపరచే విషయంలో ముఖ్యమంత్రి శ్రీబ్రహ్మానందరెడ్డి లోగడ హామీ ఇచ్చినప్పటికీ ఈవిషయంలో వీలాంటి ఫలితం కనిపించడం లేదని ఈనెల 19లోగా పై విషయంలో తగిన చర్యలు గైకొనకపోతే 20 నుండి సామూహిక నిరాహార దీక్షకు పూనుకోవలని వస్తుందని తెలంగాణా ఎస్.జి ఓ.ల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ మహ్మద్ గౌస్ ఒక ప్రకటనలో హెచ్చరించారు.

1—10 సంవత్సరాల సర్వీసు ఉన్న తెలంగాణాకు చెందిన 8700 మంది, ఆంధ్ర ప్రాంతానికి చెందిన 5వేల మంది ఎస్. జి. ఓ. లను ఇప్పటికీ కూడా తాత్కాలిక ఉద్యోగులుగానే పరిగణిస్తున్నందున వారి భవిష్యత్తు విషయంలో వారెంతో ఆందోళన చెందుతున్నారని ప్రకటనలో వివరించారు.

పశ్చిమ పాక్ వస్తు బహిష్కరణకై తూర్పు పాకిస్తాన్‌లో ఉద్యమం: మౌలానా భషానీ నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 8 (యు,ఎన్.ఐ)

తూర్పుపాకిస్తాన్ ప్రజల జానిన నంకెళ్ళను ఛేదించడానికై పశ్చిమ పాకిస్తాన్ వస్తు బహిష్కరణ ఉద్యమం ప్రారంభించనున్నట్టు పెకింగ్‌కు అనుకూలమైన నేషనల్ అవామీ పార్టీ నాయకుడు మౌలానా భషానీ ప్రకటించారు.

పశ్చిమ పాకిస్తాన్ వస్తువుల నన్నిటినీ బహిష్కరించే తమ ఉద్యమానికి తూర్పు పాకిస్తాన్‌లోని అన్ని పార్టీల సహకారం పొందే నిమిత్తం భషానీ తన స్వస్థలమైన నంలోష్ వట్టణంలో రేపు ఒకసమావేశాన్ని ఏర్పాటు చేసినట్టు కరాచీ పత్రిక తెలిపినది.

ఈ ఉద్యమంవల్ల తూర్పుపాకిస్తాన్ నిమిత్తం పశ్చిమపాకిస్తాన్‌లోని వెళ్ళవచ్చునని విలేకరులను భషానీ అండించారు. తూర్పు పాకిస్తాన్‌పై భారతదేశపు ఆధిపత్యాన్ని కానీ మరో దేశపు ఆధిపత్యాన్నికానీ తాము సహించేదిలేదని ఆయన ప్రకటించారు.

తన ప్రకటనలను కానీ, తన ఉద్యమాన్ని గురించి వార్తలనుకానీ ప్రచురించకుండా పభుత్వం ఆంక్షలువిధించడాన్ని కూడా ఆయన విమర్శించారు. జాగృతులైన తూర్పు బెంగాల్ ప్రజానీకం అన్ని నిర్బంధాలను, ఆంక్షలనూ వ్యతిరేకించి నిలబడతారని ఆయన హెచ్చరించారు.

షేక్ ముజిబుర్ రహమాన్‌తోపాటు లోగడ అగర్తలా కుట్రకేసులో నిందితుడు, లాహోర్ తీర్మానం అమలు కార్యక్రమ నిర్వాహణ సమితి అధ్యక్షుడూ అయిన హుసేన్ ఇంటిపై ఢాకా పోలీసులు దాడి జరిపారు.

సహచర ప్రధాన కార్యదర్శి, అగర్తలా కుట్రకేసులోని మరో నిందితుడూ పరారీ అయినట్టు పోలీసులు ప్రకటించారు.

ఆంధ్ర లలిత కళాసమితి వార్షికోత్సవం

సికింద్రాబాద్, జనవరి 8

దక్షిణ మధ్య రైల్వే ఆంధ్ర లలిత కళాసమితి గత బుధవారంనాడు ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమానికి రాష్ట్ర సాహిత్య అకాడమీ కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావు అధ్యక్షత వహించారు.

నాచన సోమనాథకవి రచించిన "ఉత్తర హరి వంశం"పై ఉస్మానియా విశ్వవిద్యాలయ మహిళాకళాశాల రీడరు డాక్టర్ శ్రీమతి పి. యశోదారెడ్డి ప్రసంగించారు.

అంతకుముందు సమితి ఉపాధ్యక్షుడు శ్రీ డి.సి.ఎస్. రావు అతిథులకుస్వాగతం చెప్పి రైల్వే ఉద్యోగులు సమితిని స్థాపించడంలోగల ముఖ్యోద్దేశ్యాలను వివరించారు.

డివిజనల్ ఇంజనీరు సమితి ఉపాధ్యక్షుడు శ్రీ ఎ. కె. రావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

దక్షిణ మధ్యరైల్వే ఉద్యోగులు ఇతర ప్రభుత్వోద్యోగులవలె సారస్వత, సాంస్కృతిక సంస్థ ఏర్పాటు చేసుకుని కృషి చేస్తున్నందుకు అధ్యక్షోపన్యాసంలో సంస్థ సభ్యులను శ్రీరామానుజరావు అభినందించారు.

సమితి సంయుక్త కార్యదర్శి శ్రీ జి. కోదేశ్వరరావు వందన సమర్పణ చేసారు.

పార్శ్వామిక సంబంధాల బిల్లు పట్ల నిరసనోద్యమం

11వ తేదీ నుండి ఎ. ఐ. టి. యుసి. ఆధ్వర్యాన కార్మికుల నిరాహారదీక్ష

హైదరాబాద్, జనవరి 8(యు.ఎన్.ఐ)

పార్శ్వామిక సంబంధాల బిల్లును ఉపసంహరించుకోవాలని కోరుతూ రాష్ట్రంలో ఏ.ఐ,టి.యు.సి.కి అనుబంధంగా ఉన్న కార్మిక సంఘాలలో సభ్యులుగా ఉన్న కార్మికులు ఆందోళన సాగిస్తున్నారు. ఈ సందర్భంలో ఈ నెల 9వతేదీనుండినిరసనవారంజరుపుతున్నారు ఇదే సందర్భంలో ఈ నెల 11వ తేదీనుండి సనత్‌నగర్, బాలానగర్, బార్మినార్ చౌరస్తా మొదలగు పార్శ్వామిక ప్రాంతాలలో కార్మికులు వంతులవారీ నిరాహారదీక్షలు సాగిస్తారు. నిరాహారదీక్ష క్యాంపులవద్ద ప్రతిరోజు సాయంతం బహిరంగసభలు జరుగుతాయి.

రామన్నపేట కాలేజి విద్యార్థులకు ఎన్.సి.సి. శిక్షణ

రామన్నపేట, జనవరి 8

నల్లగొండజిల్లా రామన్నపేటలోని జూనియర్ కళాశాలకు చెందిన 85 మంది ఎన్.సి సి. విద్యార్థులకు ప్రిన్సిపాల్ శ్రీ చతుర్వేది అధ్యర్యాన ఎన్.సి.సి. ఉపాధ్యాయుడు శ్రీ బి. నారాయణరెడ్డి శిక్షణ ఇచ్చి ఇటీవల వారిని కొంపల్లి ఎన్ సి సి. శిబిరానికి తీసుకువెళ్లారు అక్కడ వారం రోజులపాటు ఎన్.సి సి. కార్యక్రమాలు జరిగాయి.

పంచాయతీరాజ్ సంస్థలకు 5కోట్ల అదనపు నిధులు

విశాఖపట్టణం, జనవరి 8 (పి.టి.ఐ)

ఖర్చుచేయకుండా మిగిలిఉన్న నిధుల నుండి 1971-72లోపంచాయతీరాజ్‌సంస్థలకు అదనంగా ఐదుకోట్లు రూపాయలను ప్రభుత్వం ప్రత్యేకించుతుందని పంచాయతీరాజ్‌శాఖ కార్యదర్శి బి. ఆర్. కె. శాస్త్రి నిన్న ఇక్కడ తెలిపారు.

ఈ ఐదుకోట్ల రూపాయలతో అసంపూర్తిగా మిగిలిపోయిన పథకాలను కొత్త పథకాలను చేపట్టుతారని ఆయన సూచించారు పంచాయతీరాజ్ సంస్థలకై ఒకేసారిగా భవనాలను నిర్మించుతారు. ఈ ఆర్థిక సంవత్సరము ముగిసేలోగా పంచాయతీరాజ్ సర్వీస్ నిబంధనలను నికరపరుస్తారు.

కాంగ్రెస్ టిక్కెట్లు

(1వ పేజీ తరువాయి)

తన అదృష్టాన్ని పరీక్షించుకుంటుంది

నర్సాపురం జిల్లాలో అధికారకాంగ్రెస్ లోక్‌సభ స్థానాలకు పలువురు కొత్త అభ్యర్థులను నిలబెట్టుతుంది. ఒంగోలు నియోజకవర్గంనుండి అధికార కాంగ్రెస్ వజ్జాన రాష్ట్రమంత్రి అంకినీడు ప్రసాదరావు ప్రముఖ స్వతంత్రపార్టీనాయకుడు ఎస్ జి రంగాను ఎదుర్కొనవలసి రావచ్చు.

అధికార కాంగ్రెస్ ఈ తరవ మాజీ మంత్రిఎన్.బి.సి.పట్టాభిరామారావునురాజమండ్రినుండి, ప్రభుత్వవ ప్రస్తుత ప్రధాన కార్యదర్శి ఎం.టి.రాజును నర్సాపూర్ నుండి నంజీవరావును కాకినాడనుండి నలబెల్లి అవకాశాలు న్నాయి. శ్రీ నంజీవరావు ప్రస్తుతం శాసనసభా సభ్యులు, కాకినాడ పార్లమెంటరీసీటుకు ఇంత కాలంగా కీర్తిశేషులు మొసలికంటి తిరుమలరావు ప్రాతినిధ్యం వహించారు. మరొక ప్రస్తుతశాసనసభ్యులు పులి వెంకటరెడ్డి కావాలినియోజకవర్గంనుండి పోటీ చేసే అవకాశం ఉన్నది

కేంద్రంలో ప్రస్తుతం మంత్రులుగాఉన్న జి, సంజీవయ్య, కె. వి. రఘునాథరెడ్డి గారలను లోక్‌సభకు పోటీ చేయవద్దని కాంగ్రెస్ అది నాయకత్వంసలహాఇచ్చిన దటకేంద్రంలోమంత్రులుగా ఉన్న కె.రఘురామయ్య డాక్టర్ కె. ఎల్. రావు, బి.ఎస్. మూర్తి ఆర్.పార్థసారథిగుంటూరు, విజయవాడఅమలాపురం రాజంపేట నుండి పోటీ చేస్తారు.

శ్రీ కాకుళంనుండి బి. రాజగోపాలరావును అధికార కాంగ్రెస్ నిలుపుతుంది. చిత్తూరు నుండి విధాన పరిషత్తు సభ్యులైన సి. నరసింహారెడ్డి ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకుడు ఎన్. పి చెంగల్వ రాయనాడుతో పోటీ చేస్తారు. రాయలసీమలో ప్రతిపక్ష కాంగ్రెస్ స్వతంత్ర పార్టీలనుండి అధికార కాంగ్రెస్ తీవ్రమైన పోటీని ఎదుర్కొనవలసి ఉంటుంది.

కమ్యూనిస్టు పార్టీ, కమ్యూనిస్టు మార్క్సిస్టు పార్టీలతో కొన్ని లోక్‌సభ స్థానాల విషయంలో అధికార కాంగ్రెస్ సర్దుబాట్లు చేసుకోనే అవకాశం ఉన్నది. తెలంగాణాలో అధికార కాంగ్రెస్ కమ్యూనిస్టు పార్టీ కమ్యూనిస్టు మార్క్సిస్టు పార్టీ కలసి కట్టుగా ప్రజాసమితిని ఈ ఎన్నికలలో ఎదుర్కొనడానికి ప్రయత్నించుతాయి.

ఆంధ్రప్రదేశ్ నుండి లోక్‌సభకు ఉన్న 41 స్థానాలలో 40 స్థానాలకు అధికార కాంగ్రెస్ పోటీ చేస్తున్నది. విశాఖ పట్టణంలో తెన్నేటి విశ్వనాథానికి అధికార కాంగ్రెస్ పోటీ పెట్టబోదు.

ఆర్. టి. సి. కి కోటి రూపాయల లాభం

మంత్రి లక్ష్మీనర్సయ్య ప్రకటన

((ఆంధ్రభూమి విలేకరి)

భద్రాచలం, జనవరి 8

రాష్ట్ర రోడ్డు రవాణాసంస్థకు ఈసంవత్సరం కోటి రూపాయలు లాభం వచ్చినదనీ, అయితే గతసంవత్సరం కోటిన్నర రూపాయలనష్టం వచ్చినదని రాష్ట్రరవాణాశాఖ మంత్రి శ్రీ ఎమ్ ఎస్. లక్ష్మీనర్సయ్య నేడిక్కడ విలేకరులతో అన్నారు.

మిగతా జిల్లాలలోకూడా బస్సురూట్లను జాతీయం చెస్తారా అని ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పుతూ అక్కడ బస్సురూట్లను జాతీయం చేయడానికి ఆర్థిక శాఖ అనుమతించలేదని ఆయన అన్నారు.

అంతర్ రాష్ట్రాల సర్వీసులను నడిపేందుకు ఆర్. టి సి. అధికారులు ఇతర రాష్ట్రాల అధికారులతో సంప్రతింపులు జరుపుతున్నారని ఆయన చెప్పారు

బస్సులనుసమర్థవంతంగానడిపేందుకు జీవిత బీమా సంస్థనుంచి ఒక కోటి రూపాయలు, తిరుపతి దేవస్థానంనుండి ఒక కోటి రూపాయలను కార్పొరేషన్ తీసుకోదలచినట్టు మంత్రి తెలిపారు.

భద్రాచలం నుండి మధ్యప్రదేశ్‌లో జగదల్‌పూర్‌కు బస్సు సర్వీసుల నడిపే విషయంలో చర్చలు జరుగుతున్నట్టు మంత్రి చెప్పారు.

భద్రాచలంలో రోడ్డు స్థితి బాగా లేదని శ్రీ లక్ష్మీనర్సయ్య అన్నారు.

ఈ దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు జరుపుటం ఒక విశేషమనీ ఇందుకు బాధ్యులైన దేవస్థానం ట్రస్టు బోర్డు చైర్మన్ శ్రీ యతిరాజరావునుఆయన అభినందించారు.

నగరంలో వోటర్ల నమోదుకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి

సెన్‌సర్వర్కరు ఎస్.ఎస్.బి. సభ్యుని టెలిగ్రామ్

హైదరాబాద్, జనవరి 8

అర్హాంతర ఎన్నికలసందర్భంగానగర వోటర్ల జాబితాలో కొత్త పేరును నమోదు చేసుకోవడం లేదని నగర ఎన్నికల గిజిస్ట్రేషను అధికారి ప్రకటించారని, ఇది ఎన్నికల కమిషనర్ ప్రకటనకు విరుద్ధంగా ఉన్నదని పేర్కొంటూ ఎస్.ఎస్.బి రాష్ట్రశాఖ పార్లమెంటరీ కమిటి కార్యదర్శి శ్రీ టి. సురమోహి ఎన్నికల కమిషనర్‌కు తంతి ద్వారా తెలిపారు.

ఈ విషయంలో వెంటనే జోక్యం కలిగించుకొని పరిస్థితులు చక్కదిద్దాలని కూడా ఆయన కోరారు.

కామన్వెల్త్ విచ్ఛిత్తి నివారణకై ప్రధానులకు విజ్ఞప్తి

లండన్, జనవరి 8 [ఎ.ఎప్.పి]

దక్షిణాఫ్రికాకు ఆయుధాల సరఫరా సమస్య కామన్వెల్తు విచ్ఛిత్తికి దారితీయకుండా చూడాలని, యీనెల 14 నుండి సింగపూర్‌లో జరిగే కామన్వెల్తుప్రధానుల సమావేశానికి హాజరయ్యే ప్రధానులు, రాజ్యాధినేతలకు బ్రిటిష్ పరిపాలనవ్యవహారాల మాజీ కార్యదర్శి గ్రీన్‌వుడ్ విజ్ఞప్తి చేసారు.

దక్షిణాఫ్రికాకు ఆయుధాలువిక్రయించాలనేప్రతిపాదననుఅందరివలెనేతానుకూడా ఖండిస్తూన్నానని, అయితే మీమీవలుకు బడిని ఉపయోగించి కామన్వెల్తు విచ్ఛిత్తి కాకుండా నివారించాలని విజ్ఞప్తి చేస్తున్నానని గ్రీన్‌వుడ్ తనలేఖలో పేర్కొన్నారు.

వియత్నామ్‌లోకనుంది సైనికులు ఉంటారట

భద్రతకోసమేతప్ప యుద్ధంలో పముఖపాత్ర వహించరని అమెరికన్ అధికారుల వివరణ

వాషింగ్టన్, జనవరి 8 (యు.పి.ఐ)

వచ్చే మేనెల ఒకటవతేదీ తరువాత వియత్నామ్ యుద్ధంలో అమెరికా సేనలు ఇక ప్రముఖపాత్ర వహించవని, అయితే దక్షిణ వియత్నామ్ భద్రతకోసం లక్ష మందికిపైగా సైనికులు అక్కడే ఉండిపోతారనీ అమెరికా సైనికాధికారులు తెలిపారు.

మే ఒకటవతేదీ తరువాతకూడా వియత్నామ్‌నుండి అమెరికన్ సేనల ఉపసంహరణ కొనసాగినప్పటికి 50 శాతం మేర సైనికులు అక్కడే ఉంటారని అధికారులు చెప్పారు.

దక్షిణ వియత్నామ్ భద్రతాఏర్పాట్లలో సైగాన్ ప్రభుత్వానికి వారు తోడ్పడలేదు.

అడ్డిక్‌మెట్ యువజన సమాఖ్య సమావేశం

హైదరాబాద్, జనవరి 8

అడ్డిక్‌మెట్‌లోని యువజన సమాఖ్య సర్వసభ్య సమావేశం శ్రీ వి. వెంకటస్వామి అధ్యక్షతన అంబేద్కర్ స్మారక హాలులో గత బుధవారంనాడు జరిగింది.

హైదరాబాద్ యువజన సమాఖ్య ఉపాధ్యక్షుడు శ్రీ వి. ఎస్. భరత్‌రాజ్, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. పుల్లారెడ్డి. శ్రీ ఏ. రాజయ్య, శ్రీ రాంచందర్ ప్రభృతులు ప్రసంగించారు.

ఈ క్రిందివారు నూతన సంవత్సర కార్యవర్గానికి ఎన్నికైనారు.

అధ్యక్షుడు: శ్రీ జి. యెల్లం, ఉపాధ్యక్షుడు: శ్రీ జి. కృష్ణ, ప్రధాన కార్యదర్శి శ్రీ కె. గోపాల్‌రెడ్డి సహాయ కార్యదర్శి: శ్రీ అనిసుర్ రహమాన్, కోశాధికారి. శ్రీ కె. వెంకటేశం.

మరి 7 మంది సభ్యులు.

శ్రీ వి. వెంకటస్వామి వందన సమర్పణ చేసారు,

జాంబియా సైనిక దళాలనుండి 17మంది అధికారుల బర్తరఫ్

లుసాకా జనవరి 8

మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదు
ఇంజనీరింగ్ విభాగం
నూతనంచెండింగ్ ఇంజనీరు కార్యాలయం
టెండరు నోటీసు

కాంట్రాక్టు పద్ధతి..... కె-1 ఉజ్జాయింపుగా

పని వివరము	ధరావతు	పనిపూర్తిచేయు వ్యవధి
1. యాడ్‌గార్ హాస్పేన్ కుంట పార్ట్ 2, గ్రూప్ 1 వద్ద స్లమ్‌క్లియరెన్స్ పథకం క్రింద ఆర్. సి. సి. ఫ్రేమ్డ్ స్ట్రక్చర్‌తో రెండంతస్తుల బ్లాకులు (8) ప్రతి దానిలో 12 గృహములు నిర్మించుట.	7990/-	9 నెలలు
2. —డిటో— గ్రూప్ 2 వద్ద	7990/-	9 నెలలు
3. దోస్తులగూడ ఇ. నెం. 1-1-336/-39ఎ,—నుండి నంగిత్ టాకీస్ వరకు ఎన్. డబ్ల్యు. డ్రైన్‌లను నిర్మించుట.	1875/-	4 నెలలు

4. టెండర్లను ఎం.సి.హెచ్ నూపరింటెండింగ్ ఇంజనీరు 20-1-1971 తేదీ సాయంకాలం 3 గం. వరకు స్వీకరించి, అదేరోజు సా 4గం. విప్పుతారు. టెండరు దార్లు వ్రతినిధులు హాజరు కావచ్చును.

5. సేల్సుటాక్సుతో సహా సెట్టు ఒక్కంటికి రూ. 12-36 చెల్లించి దరఖాస్తు ద్వారా విక్రయమైన టెండరు నోటీసు, షెడ్యూల్సు, స్పెసిఫికేషన్లు, ప్లానులు ఎం. సి. హెచ్ నూపరింటెండింగ్ ఇంజనీరు నుండి పొందవచ్చును ఇట్టి ధరను అదనపు కమిషనర్/కమిషనర్ పేరిట మున్సిపల్ ట్రెజరీలో చెల్లించి పొందిన చలానును దరఖాస్తుతో జతపరిచి టెండరు డాక్యుమెంట్లకొరకు అభ్యర్థించవలెను మనియార్డర్లు చెక్కులు, బ్యాంక్ డ్రాఫ్టులు చెల్లనేరవు

6. టెండర్లను నిర్దేశించబడిన ఫారములలో మాత్రమే పూర్తి చేసి కవరులో సీలుచేసి, పైన "టెండర్" అనియు, విప్పబడు తేదీకూడ తప్పనిసరిగా వ్రాయవలెను.

7. టెండరు డాక్యుమెంట్లకోసం దరఖాస్తులు 12-1-1971 తేదీలోగా అందజేయవలెను. తరువాత అందిన టెండర్లు సాధారణముగా పరిశీలించబడవు. టెండరు డాక్యుమెంట్లు 16-1-1971 తేదీ నుండి నూపరింటెండింగ్ ఇంజనీర్ ఎం. సి.హెచ్. వారి కార్యాలయంలో పని చేయు సమయములో ధరకు లభిస్తాయి

8. ధరావతు డబ్బును పైన నిర్దేశించబడిన విధముగా చెల్లించి పొందిన చలానును టెండరుతో తప్పనిసరిగా జతపరిచి వంపవలెను. చెక్కులు, రొక్కము స్వీకరించబడవు.

9. పైన పేర్కొన్న 7, 9 క్లాజులలోని నిబంధనలను పాటించని టెండర్లు తిరస్కరించబడును.

10. గెలుపొందిన టెండరు దార్ల నుండి అదనపు సెక్యూరిటీగా కంట్రాక్టు యొక్క 7 1/2% రన్నింగ్ బిల్లుల నుండి మినహాయించు కొనబడగలదు.

11. హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్‌లో ఇంతవరకు రిజిష్టరు చేసుకొనని వారు, తగిన డబ్బును చెల్లించి రిజిష్టర్ చేసుకొన వచ్చును.

12. కారణములు లేకుండా ఎట్టి టెండరునుగానీ, ఒక భాగమునుగానీ లేక అన్ని టెండర్లనుగానీ తిరస్కరించు హక్కు ఎం. సి. హెచ్. నూపరింటెండింగ్ ఇంజనీరు గారికి ఉంటుంది.

13. పైన తెల్పినటువంటి పనులను చేయుటలో టెండరుదార్లకుగల పూర్వానుభవమును కూడా తెలియ జేయవలెను.

(సం॥ గోవిందయ్య)
నూపరింటెండింగ్ ఇంజనీర్
మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైద్రాబాద్

స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ స్టాఫ్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్
స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ బిల్డింగ్; గన్‌పౌండ్రీ
హైదరాబాద్ - 1.
టెండర్ నోటీస్

గడ్డిఅన్నారం, సైదాబాద్ (యూనిట్ 2)లో దిగువ తెల్పిన స్టాఫ్ క్వార్టర్ల గ్రూపుల నిర్మించుటకుగాను పైన పేర్కొన్న సొసైటి సైదాబాద్ వెంచర్ II కన్వీనర్‌కు 20-1-1971 తేదీ వరకు అందునట్లుగా సీల్డ్ టెండర్లు కోరుచున్నారు.

పనిపేరు	ధరావతు	పూర్తిచేయవలసిన గడువు
గ్రూప్ ఎ;		
17 స్టాఫ్ క్వార్టర్ల నిర్మించుట	రు. 8,075/-	31-7-71
గ్రూప్ బి:		
17 స్టాఫ్ క్వార్టర్ల నిర్మించుట	రు 8,075/-	31-7-71
గ్రూప్ సి:		
17 స్టాఫ్ క్వార్టర్ల నిర్మించుట	రు. 8,075/-	31-7-71

టెండర్ డాక్యుమెంట్ల ఖరీదు రు. 10/- (పదిపారూయలు) ఎట్టి పరిస్థితుల్లోను యీ పైకం తిరిగి యివ్వరు.

టెండరు డాక్యుమెంట్లకు దరఖాస్తులు: కన్వీనర్ వెంచర్ II ఆఫ్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ స్టాఫ్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటి లిమిటెడ్; గన్‌పౌండ్రి హైదరాబాద్-1 అడ్రసుకు పంపవలెను.

టెండర్ డాక్యుమెంట్లకు దరఖాస్తులు తీసుకొనే ఆఖరుతేది: 18-1-71 మధ్యాహ్నం 3-00 గంటలు:

ప్రతి కంట్రాక్టరుకు బిల్డింగ్ గ్రూపులలో ఒకటి మాత్రమే కేటాయించబడును

కె. వెంకటరాజమ్
కన్వీనర్

ప్రాంతీయ పరిశోధనా కేంద్రం
భారతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ
రాజేంద్రనగర్, హైదరాబాదు-30

విత్తనాల శీతలీకరణ స్టోర్సును నిర్మించుటకు, ప్రాజెక్టు కోఆర్డినేటరు (సోర్హం) మరియు ప్రాంతీయ పరిశోధనా కేంద్ర అధిపతి, సీలుచేసిన టెండర్లను కోరుచున్నారు.

టెండరు ఫారములను, నియమ నిబంధనలను, నిర్మాణ వివరములను నెట్టు ఒక్కంటికిరూ.5/-చెల్లించి 21-1-1971 తేదీవరకు పనిచేయు వేళలలో పైన పేర్కొన్న అధికారినుండి పొంది, పూర్తి చేసిన టెండర్లను అట్టి అధికారికి 22-1-1971 మధ్యాహ్నం 2గం లోగా అందజేయవలెను. టెండర్లను అదే రోజు సా. 3గం.లకు టెండరుదార్ల సమక్షంలో విప్పుతారు—

davp-818(15)70

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
అటవీ శాఖ
స్టేట్ ట్రేడింగ్ సర్కిల్, హైద్రాబాదు
పకటన

అబ్‌సన్ ఆకుల కొనుగోలు కొరకు టెండర్లు కోరుతూ ఈ కార్యాలయం 23-12-1970 తేదిన జారీ చేసిన టెండరు నోటీసులో ఇప్పటివరకు చేయబడిన సవరణ, మార్పు, చేర్పులు దిగువ విధంగా ఉన్నాయి.

1. సవరణ

టెండరు నియమ నిబంధనల 13 వ పేజీలోని 6వ కాలంలో యూనిట్ వరుస క్రమము 321 ఎదురుగా "100 బస్తాలు" అని వ్రాసియున్న దానిని "1000 బస్తాలు"గా సవరించుకొనవలెను.

2. మార్పు

అబ్‌సన్ ఆకుల కొనుగోలుకు సంబంధించిన టెండరు నోటీసులోని 11వ నిబంధన మార్చబడి, టెండర్లు కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్టు స్టేట్ ట్రేడింగ్ సర్కిల్ వారి కార్యాలయములో అందవలసినవ్యవధి మంగళవారం 19వ తేదీ 1971 సాయంకాలం 5 గం. వరకు గడువు నిర్ణయించబడినది.

3. చేర్పులు

(1) టెండరు నియమ నిబంధనలలోని 9(1)వ నిబంధనలో దిగువ చేర్పు చేయబడినది:—

పైన తెల్పిన నిబంధన వద్ద గల రూ. 2/- కు మారుగా రూ. 3/- అని చేర్చుకొని. వదం చివర "గరిష్ఠంగా రూ. 5000/- వరతుపై" అని కూడా చేర్చుకొనవలెను

(2) నియమ నిబంధనలలోని 5 (1) నిబంధనలో దిగువ నిబంధనలు కూడా చేర్చుకొనవలెను:—

(1) చట్టాన్ని అనుసరించి మరియు నిబంధన (4) ప్రకారం కొనుగోలుదారు ఇవ్వవలసిన అగ్రిమెంటుకుముందు అతడు సెక్యూరిటి డిపాజిట్‌ను మొదటి 2000 బస్తాలపై రాయల్టీలో 10% నకు సమానముగా, తదుపరి 2000 బస్తాలపై మరియు తరువాతను 5%, దిగువనిచ్చిన ఫార్ములా ప్రకారం చెల్లించవలెను.

ఆర్.పి—సి.

ఎక్కడైతే: 'ఆర్' రాయల్టీగా భావించబడునో.

'పి' టెండరులో తెలిపిన కొనుగోలు రేటుగా భావించబడి, యూనిటుకు ఆమోదించబడునో

'సి' అట్టి యూనిట్‌కు ప్రభుత్వం నిర్ణయించిన బస్తాకు అబ్‌సన్ ఆకుల ధరగా భావించబడునో"

కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్,
స్టేట్ ట్రేడింగ్ సర్కిల్.

(DIPR-1641)

గ్రామీణ ప్రాంతాలలో ప్రతిభగల విద్యార్థులకు ప్రత్యేక స్కాలర్‌షిప్‌లు
రాష్ట్ర విద్యాశాఖ సంయుక్త కార్యదర్శి పి. వి. రాజగోపాల్ వెల్లడి

హైదరాబాద్, జనవరి 8 (ఎ.ఎన్.ఎన్)

గ్రామీణప్రాంతాలకుచెందినప్రతిభగల విద్యార్థులకు ప్రత్యేక ఉపకార వేతనములను చెల్లించడానికై ప్రభుత్వం ఒకపథకాన్ని రూపొందించినది

ఈ తరగతికి చెందిన విద్యార్థులలో సెకండరీ స్థాయికిచెందిన వారికి సహాయం చేయడానికి కేంద్రప్రభుత్వం రూపొందించిన పథకం అమలు ప్రారంభమైపది

ఒక్కొక్కవంచాయతీసమితి ప్రాంతం నుండి ఇద్దరేసి ప్రతిభగల విద్యార్థులను ఎంపికచేసి ఈ స్కాలర్‌షిప్‌లు ఇస్తారు. మనరాష్ట్రంలోగల మొత్తం 320 సమితులలో సెకండరీ స్థాయిలో 640 మంది ప్రతిభగల విద్యార్థులకు కేంద్రప్రభుత్వ స్కాలర్‌షిప్‌లు లభిస్తాయి

ప్రాథమిక పాఠశాల స్థాయిలో కూడా ఇదే పద్ధతిలో ఒక పథకం రాష్ట్రప్రభుత్వం అమలుచేస్తుందని రాష్ట్రవిద్యాశాఖ సంయుక్తకార్యదర్శి శ్రీ పి. వి రాజగోపాల్ చెప్పారు.

దీనివల్ల గ్రామీణ ప్రాంతాలలోని ప్రతిభగల విద్యార్థులకు సెకండరీ స్థాయిలోనే గాక అంతకుముందే ప్రాథమిక పాఠశాల స్థాయినుండియే ఈ సహాయం లభింపజేయాలనే ఉద్దేశంతో రాష్ట్రప్రభుత్వం ఈ పథకాన్ని చేపట్టినదని శ్రీ రాజగోపాల్, చెప్పారు.

ఈవిధంగా ఎంపికచేసిన ప్రతిభగల గ్రామీణ విద్యార్థులకు విద్యాబోధనకై రాష్ట్రంలోనిసెలంగాణ,ఆంధ్రరాయలసీమ ప్రాంతాలలో3 ఆశ్రమపద్ధతిపాఠశాలలను కూడా క్రమంగా స్థాపించాలని ప్రభుత్వం యోచిస్తున్నదని ఆయన చెప్పారు

ఇటువంటి విద్యార్థులకు యూనివర్సిటి స్థాయిలోకూడా సహాయం అందితే ఇది సమగ్రపథకమవుతుందని శ్రీ రాజగోపాల్ అన్నారు.

వెండికోలు గ్రామంలో "కళా కేత్ర" వారి నాటక ప్రదర్శన
నంగారెడ్డి, జనవరి 8

అందోల్ తాలూకా వెండికోలు గ్రామములో నటరాజ కళానికేతన్ వారు "వెంకటేశ్వర మహాత్మ్యం" అనే నాటకం ఇటీవల ప్రదర్శించారు ఈ నాటక సంస్థ ప్రారంభించడానికై శ్రీయుతులు చంద్రారెడ్డి, లక్ష్మారెడ్డి, యాదవరెడ్డి మొదలైన గ్రామ యువకులు అవిరళకృషి చేసారు.

వెండికోలు గ్రామప్రాశస్త్యం శ్రీ ఎమ్. దేవీప్రసాద్ నాటక ప్రదర్శనకు ముందు ప్రసంగిస్తూ తెలియ చేసారు.

గ్రామానికి త్వరలోనే రోడ్డు నిర్మాణానికై ఏర్పాట్లు చేయగలమని విధాన పరిషత్ సభ్యుడు శ్రీ జోగిపేట లక్ష్మారెడ్డి వ్యక్తం చేసారు.

ఆ తర్వాత జరిగిన నాటక ప్రదర్శనలోని నటులు ఆయాపాత్రలను సమర్థవంతంగా నటించారు.

గ్రామసర్పంచ్ శ్రీ కూచిరెడ్డి కళానికేతన్ వారికి ప్రదర్శన సందర్భంగా సహకరించారు.

సూర్యాపేటలో చర్మ పారిశ్రామిక సహకార సంఘం
(ఆంధ్రభూమి విలేకరి)
సూర్యాపేట, జనవరి 8

సూర్యాపేటలో చర్మపారిశ్రామిక సహకార సంఘ సమావేశం ఇటీవల జరిగింది. ఈ సమావేశానికి దాదాపు 40 మంది హాజరైనారు. శ్రీ చంద్రగిరి శంకరయ్య అధ్యక్షత వహించారు. పరిశ్రమల విస్తరణ అధికారి శ్రీ యు. సర్వింగరావు, సహకార సంఘ ఉద్దేశ్యం ప్రభుత్వం చేస్తున్న సహకారాలను వివరించారు.

ఈక్రిందివారిని కార్యవర్గానికి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు: శ్రీ చం దగిరి శంకరయ్య
ఉపాధ్యక్షుడు: శ్రీ చింతలచర్ల లక్ష్మయ్య
కార్యదర్శి: శ్రీ కానుకుర్తి నర్సయ్య,
సహాయ కార్యదర్శి : శ్రీ కానుకుర్తి యెల్లయ్య, కోశాధికారి: శ్రీ చంద్రస్వామి.

ఇండియన్ ఎయిర్‌లైన్
ఎయిర్‌పోర్ట్, మెయిన్ బుకింగ్ ఆఫీసు మరియు హేంగర్స్‌వద్ద గల శానిటరీ మరియు ప్లంబింగ్ ఇన్‌స్టాలేషన్ల మెయింటినెన్సు కొరకు శానిటరీ మరియు ప్లంబింగ్ కంట్రాక్టర్లనుండి సీలు చేయబడిన వార్షిక టెండర్లు కోరబడుచున్నవి. పని పద్ధతి మరియు తదితర వివరములను వర్క్స్ ఇంజినీర్ కార్యాలయంనుండి పని చేయు రోజులలో ఉదయం 10 గం. నుండి సాయంకాలం 4 గం. వరకు, శనివారములలో ఉదయం 9 గం.నుండిమధ్యాహ్నం 12 గం. వరకు పొందవచ్చును. సీలు చేసిన టెండర్లు ఈ దిగువ సంతకము చేసిన వారికి 15-1-1971 తేదీ సా.3గం. లోగా అందజేయవలెను.

ఛీఫ్ ఇంజినీర్
ఇండియన్ ఎయిర్‌లైన్స్, బేగంపేట.

మంచినీటిని కనుగొనే నూతన పద్ధతి
మద్రాసు, జనవరి 8

భూమిలోకి లోతుగా త్రవ్వకుండా భూమి క్రిందిభాగంలో ఉండే మంచినీటిని కనుగొనే ఒక నూతనపద్ధతికి అమెరికాలో ఒక యువ భూతత్వవేత్త కనుగొన్నారు. భూమి ఉపరితలంపై కొలవటానికి వీలయే ఉష్ణోగ్రత మార్పులనుబట్టి భూమి క్రింద ఉన్న నీటి ఉనికి తెలుస్తుందని, పెన్సిల్వేనియా స్టేట్ యూనివర్సిటీలో ఫిలిప్ జె. ఒ బ్రీన్ రిండేళ్లుగా సలిపిన పరిశోధనల వల్ల తేలింది

ఈ పద్ధతిపల్ల తక్కువ ఖర్చులో నీటి ఉనికిని గుర్తించవచ్చు.భూమి పైభాగంలో ఏమీ మార్పు చెయ్యనక్కరలేదు. ఈ ఉష్ణోగ్రత మార్పులను విమానాలలోనుంచి కూడా కనుగొనవచ్చు. ప్రపంచంలో పలు భాగాలలో నీటిని కనుగొనటంలో విప్లవాత్మకమైన మార్పు తీసుకురావచ్చు.

భూమి అంతర్భాగంలో ఎక్విఫెర్స్ అనే నీటి సముదాయాలు వాటి యొక్క ప్రచ్ఛన్న ఛాయలను కలుగజేయటంవల్ల భూమి ఉపరితలం వెచ్చగా ఉండడంగాని, చల్లగా ఉండడంగాని జరుగుతుంది.

ఉష్ణోగ్రతను కొలవవలసిన వివిధ స్థలాలలోఉంచే ఆరడుగుల కడ్డీలలోకి థెర్మిస్టర్ (ఎలెక్ట్రానిక్ థర్మామీటర్)ను జొప్పించి అక్కడి ఉష్ణోగ్రతలను ఓ బ్రిడ్ తీసుకొంటారు ఆ ఉష్ణోగ్రతలను పరిశీలించిన మీదట ఎక్విఫెర్ ఉన్నదీ లేనిదీ ఉన్నట్టయితే, ఎదతెగరుంటా నీరు సమృద్ధిగా లభించి, భూమిలో కన్నం వేయటానికి అనువైన స్థలాన్ని. నిర్ణయిస్తారు.

ఇన్ఫ్రారెడ్ కొలమానంతో దూరం నుంచే ఈ ఉష్ణోగ్రతలను కనిపెట్టవచ్చు గాబట్టి, అటువంటి ఉష్ణోగ్రగల మేప్‌లను విమానాలలోనుంచే ఉష్ణోగ్రతలను తీసుకొని తయారుచేయవచ్చునని ఓ బ్రీన్ చెప్పారు. ఎప్పుడు ఈ ఇన్ఫ్రారెడ్ విధానాన్ని రూపొందించడానికి ప్రయత్నిస్తున్నారు. అదికనుక విజయవంతమయితే ఎక్కువవేగంతోపోయే విమానాల ద్వారాగాని, భూమిచుట్టూతిరిగే అంతరిక్షరాకెట్‌ల ద్వారాగాని, పారిశ్రామిక సంస్థలకు గాని తెలియజేయవచ్చు

ఏమైనప్పటికీ, ఈపద్ధతిలోకలిగే చాలా అవరోధాలను భూమి పైభాగంలో ఆయా స్థలాలలో కొలిచే విధానాలతో పోల్చి, వాటిని అధిగమించటానికి ప్రయత్నిస్తున్నారు. మట్టి ఉష్ణోగతను నిర్ణయించేటప్పుడు: ఎక్విఫర్స్‌నే కాకుండా ఇంకా ఇతర పరిణామాలనుకూడా ఆయన పరిగణనలోకి తీసుకొంటున్నారు ఉదాహరణకు. మట్టి ఉష్ణోగ్రతవల్ల కూడా, మంచు పల్ల మారుతుంది. భూమిలో అధిక ఉష్ణోగ్రతవల్లకూడా పైభాగంలో మట్టి ఉష్ణోగ్రత మారుతుంది గాలి మార్పువల్లకూడా ఇది సంభవిస్తుంది.

ప్రజాసమితిలో ప్రత్యేక రాష్ట్రవాదులు 10 న వేరుగా సమావేశం
హైదరాబాద్, జనవరి 8

ప్రజాసమితిలో ప్రత్యేక తెలంగాణా ఆశయంపట్ల విశ్వాసంగల వారి సమావేశం ఈ నెల 10 వ తేదీన నగరంలో వేరుగా జరుగుతుంది.

ప్రత్యేక రాష్ట్రసాధనకు అవరోధంగా ఉన్న అధికార కాంగ్రెస్‌తో పోరాడి ఈ లక్ష్యసాధనకు ఒక కార్యక్రమం రూపొందించుకొనడానికై ఈ నెల 10 వ తేదీన మధ్యాహ్నం మూడు గంటలకు రామ్‌కోట్ నరోజినీదేవి హాలులో ఈ సమావేశం జరుగుతుందని శ్రీ బద్రీ విశాల్‌పిట్టి ప్రకటించారు

తెలంగాణా ప్రజాసమితిలో చెన్నారెడ్డి నాయకత్వాన ఉన్నవర్గం ప్రధానిఇందిరా గాంధీతో కలసిపోయి. ప్రత్యేక రాష్ట్ర సాధన లక్ష్యాన్ని వదలి, ఎన్నికలలో కాంగ్రెసు టికెట్లకై ఎగబడుతూ, ప్రజా సమితిని అధికార కాంగ్రెసుకు తోకగా మార్చివేసే క్రమంగా సమితిని రద్దుచేయడానికి చేస్తున్న ప్రయత్నాల దృష్ట్యా ప్రత్యేక రాష్ట్రఉద్యమం నీరుగారిపోకుండ చూడడం. ఎంతైనా అవసరమని, తెలంగాణారాష్ట్రం సాధించుకోవలసిన అవసరం ఉన్నదని గుర్తించే వారందరూ ఈఆశయ సాధనకై భవిష్యత్ కార్యక్రమం రూపొందించుకోవాలని ఈ బద్రీవిశాల్‌పిట్టి శ్రీ నాయని నరసింహారెడ్డి జారీచేసిన ప్రకటనలో తెలియజేసారు.

ప్రత్యేక రాష్ట్రవాదులందరూ ఈసమావేశంలో పాల్గొనాలని వారు విజ్ఞప్తిచేసారు

సంయుక్త సోషలిస్టుపార్టి, స్వతంత్ర పార్టి, ప్రతిపక్ష కాంగ్రెసు ప్రతినిధులు నిన్న సమావేశమై అధికార కాంగ్రెసుతో డాక్టర్ చెన్నారెడ్డి వర్గం మిలాఖత్ సమస్యపై గైకొన్న నిర్ణయంమేరకు ఈ సమావేశంలో పాల్గొన్న తాము ఈ చర్యలు గైకొంటున్నట్టు శ్రీబద్రివిశాల్ శ్రీనాయని. నరసింహారెడ్డి ఈ ప్రకటనలో తెలియజేసారు.

నేడు 'నిరసనదినం' జరుపాలని స్వర్ణకార సంఘం విజ్ఞప్తి
హైదరాబాద్, జనవరి 8

స్వర్ణనియంత్రణకు వ్యతిరేకంగా రేపు స్వర్ణకారులంతా 'నిరసనదినం' జరుపవలసినదిగా జంటనగరాల స్వర్ణ సంఘం నేడు విలుపు ఇచ్చినది.

అఖిలభారత స్వర్ణకార సంఘం, రాష్ట్ర స్వర్ణకార సంఘం నిర్ణయం ఈమేరకు ఈ నిరసనను పాటించవలసినదిగా జంట నగరాల స్వర్ణకార సంఘం కార్యదర్శి శ్రీ ఎం. శ్రీనివాసాచారి విజ్ఞప్తి చేసారు.

జనవరి 9వ తేదీ స్వర్ణకారులకు అత్యంత విచారకరమైన దినము 1963 జనవరి 9నాడే కేంద్ర ప్రభుత్వం బంగారం కంట్రోలు బిల్లును ప్రవేశపెట్టినందున లక్షలాది స్వర్ణకారులు వృత్తిని కోల్పాయినారు. అందుకుగాను రేపు దేశవ్యాప్తంగా స్వర్ణకారుల నిరసన దినం జరుపుతారు.

జంటనగరాలలోని స్వర్ణకారులు రేపు తమతమ దుకాణాలను మూసివేసి నిరసన దినం పాటించవలసిందిగా ఆ య సంకోరారు.

హైడ్రోజన్ బాంబు తయారీకి ఫ్రాన్స్ నిర్ణయం
